

అధికారులతో మాట్లాడుతున్న జడ్సీ అపూర్వ్‌చౌహాన్

సమస్యల పరిష్కార వేదిక 'ప్రజావాణి'

● జడ్సీ అపూర్వ్‌చౌహాన్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జోనల్ కమిషనర్ అపూర్వ్‌చౌహాన్ తెలిపారు. కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి 24 ఫిర్యాదులు అందాయని చెప్పారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో తక్షణమే పరిష్కరించాలని అధికారులను జడ్సీ ఆదేశించారు. సమస్యలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. చిన్నచిన్న సమస్యలకు కూడా పరిష్కరించకుండా ఉంటే ఎలా అని అధికారులను జడ్సీ ప్రశ్నించారు. సర్కిల్ స్థాయిలో పరిష్కారం కావాల్సిన సమస్యలు జోనల్‌కు ఎందుకు వస్తున్నాయని ఆయా సర్కిల్స్ అధికారులను జడ్సీ ప్రశ్నించారు. అధికారులు నిర్లక్ష్యం వీడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆయన సూచించారు.

నాలా పనులు త్వరగా పూర్తి చేయాలి

● అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): నాలా నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం అధికారులను ఆదేశించారు. అల్లాపూర్ డివిజన్‌లోని రామారావు నగర్‌లో రూ.1.6 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నాలా నిర్మాణ పనులను సోమవారం పరిశీలించారు.



రామారావునగర్‌లో నాలా పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వర్షాకాలంలో రామారావునగర్‌లో వరద బీభత్సం సృష్టించేదని, ప్రస్తుత నాలా పనులు పూర్తయితే ఆ సమస్యకు శాశ్వతంగా పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో నాలా నిర్మాణానికి అదనంగా నిధులు సమకూర్చుకున్నామని గుర్తు చేశారు. రామారావు నాలా రిటైనింగ్ వాల్, సైడ్ వాల్ పనులు వేగవంతమయ్యాయని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి బీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం, రామారావునగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, ఆవుల సంజీవ్, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు



పీర్ల ఉత్సవంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఎన్టీఆర్‌నగర్‌లో పీర్ల పండుగ

హైదర్‌నగర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లోని దర్గాలో ఆదివారం రాత్రి పీర్ల పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు జరుపుకునే ముఖ్య పండుగల్లో రంజాన్, బక్రీద్ తర్వాత మొహర్రం ఒకటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజా, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

మహిళలకు అండగా ప్రభుత్వం: కార్పొరేటర్ రాగం

గచ్చిబౌలి, జూలై 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందని, వారి ఎదుగుదల కోసం సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లిలో సోమవారం పట్టణ మహిళా సంక్షేమ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాలకు రావాల్సిన వడ్డీలేని రుణాలను త్వరలోనే ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, కొత్తగా సంఘాలు ఏర్పాటు చేసుకునే మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శిరీషకు శుభాకాంక్షలు చెబుతున్న అధికారులు, సిబ్బంది

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన శిరీష

గచ్చిబౌలి, జూలై 7(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా శిరీష సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఆనంద్ ఉద్యోగ విరమణ చేయడంతో ఇక్కడ ఖాళీ ఏర్పడింది. జీహెచ్ఎంసీ పరిధిలోని ఇంజనీర్ల బదిలీల్లో భాగంగా కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో పనిచేస్తున్న శిరీష ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని అధికారులు, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్లు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్‌హెచ్‌ఓకు సన్మానం



కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌ఓగా ఇటీవల భాధ్యతలు స్వీకరించిన వెంకటసుబ్బారావును మూసాపేట కాంగ్రెస్ నాయకుడు చున్నూ పాష సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఆయన వెంట నాయకులు గిరీష్‌కుమార్, అన్వర్, ఖాజాపాషా, రామకృష్ణ ఉన్నారు.

- కూకట్‌పల్లి, జూలై 7 (ఆంధ్రజ్యోతి)

వన మహోత్సవానికి సర్వం సిద్ధం!

కూకట్‌పల్లిలో 6.25లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

ఒక్కో సర్కిల్‌కు 3 వేల ఔషధ మొక్కలు



గాజులరామారం హెచ్ఎంటీ నర్సరీలో పంపిణీకి సిద్ధంగా ఉన్న మొక్కలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): వనమహోత్సవం 2025-26లో జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్‌లో మొక్కలు నాటేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. హరిత హైదరాబాద్ దిశగా ప్రభుత్వం అడుగులేస్తుంది. సోమవారం రాజేంద్రనగర్ వ్యవసాయ వర్సిటీలో సీఎం రేవంత్‌రెడ్డి వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. మరో రెండు, మూడు రోజుల్లో నగరమంతా మొక్కలు నాటే కార్యక్రమానికి అధికారులు సన్నద్ధమవుతున్నారు. అందులో భాగంగానే కూకట్‌పల్లి జోన్ పరిధిలో అర్బన్ బయోడైవర్సిటీ ఆధ్వర్యంలో 6,25,000 మొక్కలు నాటాలని నిర్ణయించారు. మెయిన్ రోడ్లు, మీడియన్స్, పార్కులు, ఖాళీ ప్రదేశాలు, విద్యాసంస్థలు పరిసర ప్రాంతాల్లో నాటి.. వాటి రక్షణకు చర్యలు తీసుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.

కూకట్‌పల్లి జోన్‌లో..

జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్ పరిధిలో కూకట్‌పల్లి, మూసాపేట, కుత్బుల్లాపూర్, గాజులరామారం, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో పెద్దఎత్తున మొక్కలు నాటనున్నారు. డివిజన్ ప్రధాన రోడ్ల మధ్యలో మొక్కలు నాటి అందంగా కనిపించేలా చర్యలు చేపట్టారు. 6.25లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్న అధికారులు.. మెయిన్ రోడ్డుకిరువైపులా, అభివృద్ధి చేసిన పార్కులతో పాటు జీహెచ్ఎంసీ ఖాళీ ప్రదేశాల్లో ఎక్కువ సంఖ్యలో మొక్కలు నాటేందుకు సిద్ధమయ్యారు. సర్కిల్ 24, 25, 27లో కొత్తగా ఏర్పాటు చేయనున్న పార్కుల్లో ఒక్కోదాంట్లో 51,633 చొప్పున మూడు పార్కుల్లో 1,54,900 మొక్కలు నాటేలా ప్రణాళికలు రచించారు. జోన్ మొత్తానికి సంబంధించి గాజులరామారం హెచ్ఎంటీ నర్సరీలో మొక్కలను పెంచారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. వనమహోత్సవల లక్ష్యం నెరవేరుతుందా లేదా అన్నది సందేహమే. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం.. కూకట్‌పల్లిలో ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్దగా లేకపోవడంతో వనమహోత్సవ లక్ష్యం నెరవేరడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతేడాది వనమహోత్సవ లక్ష్యం పూర్తి కాలేదు. ఈ సారైనా లక్ష్యాన్ని పూర్తి చేస్తారా లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.



కన్హా శాంతి వనంలో ఔషధ మొక్కలు

సర్కిల్‌కు మూడు వేల మొక్కలు...

కూకట్‌పల్లిలోని ఒక్కో సర్కిల్‌కు మూడు వేల మొక్కలు పంపిణీ చేయడమే లక్ష్యంగా అధికారులు నిర్ణయించారు. సర్కిల్‌కు మూడు వేల చొప్పున 15వేల మొక్కలను పంపిణీ చేసేందుకు కన్హా శాంతి వనంలో మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. ఇంటి ముందు, పెరట్లో మొక్కలు పెంచుకునేలా అర్బన్ బయోడైవర్సిటీ అధికారులు వారికి ఇష్టమైన, ఆకర్షణీయమైన మొక్కలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఔషధ మొక్కలు, మల్టీ విటమిన్‌తో పాటు పూజలు చేసుకునే తులసీ, ఇంటి ముందు అందంగా ఉండే పూల మొక్కలను పంపిణీ చేస్తామని అధికారులు చెబుతున్నారు. సొంతింటితో పాటు అపార్ట్‌మెంట్స్‌లో కూడా తాము ఇచ్చే మొక్కలను పెంచుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో జీవించడానికి ఇవి దోహదపడతాయని వారు చెబుతున్నారు.

వనమహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

వనమహోత్సవంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలను భాగస్వామ్యం చేస్తాం. కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాలు, విద్యాసంస్థలు ఇందులో పాల్గొనేలా చూస్తున్నాం. అందరి సహకారంతో వనమహోత్సవాన్ని విజయవంతం చేసే దిశగా ప్రణాళికలు రచిస్తున్నాం. ఇప్పటికే ఏయే సర్కిల్‌కు ఎన్నెన్ని మొక్కలు నాటాలి, పంచే వివరాల జాబితాను రెడీ చేశాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని ప్రారంభిస్తాం.

- పద్మనాభ, యూబీడీ డిప్యూటీ డైరెక్టర్, జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆకాంక్షించారు. కూకట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో సోమవారం మహిళా శక్తి వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సంతోషంగా ఉందని అన్నారు. స్వయం ఉపాధి కోసం బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు మంజూరయ్యేలా చూడాలని సీవోలను ఆదేశించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు గతంలో పావలా వడ్డీకే రుణాలు ఇచ్చామని గుర్తు చేశారు. డీసీ గంగాధర్, పీవో ఇంద్రసేన, డీపీఓ రాజశేఖర్, సీఓలు మల్కి, మహిపాల్‌రెడ్డి, మురళి, సుజాత, ఇందిర, ప్రసాద్, కార్పొరేటర్లు ముద్దం నర్సింహ యాదవ్, సబియా గౌసుద్దీన్, కొడిచెర్ల మహేందర్ పాల్గొన్నారు.



మహిళా శక్తి వారోత్సవాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

శ్రీశ్రీనగర్ కాలనీ అభివృద్ధికి కృషి..

కూకట్‌పల్లి: ఇందిరానగర్, శ్రీశ్రీ నగర్ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు సుందరీకరణ చేసే బాధ్యత తానే తీసుకుంటామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలకు హామీనిచ్చారు. బాలానగర్ డివిజన్‌లోని ఇందిరానగర్ బస్తీ, శ్రీశ్రీనగర్ కాలనీల్లో ఎమ్మెల్యే కాలనీవాసులతో కలిసి సోమవారం పర్యటించారు. కాలనీ సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే రోడ్లు, డ్రైనేజీ, మంచినీటివసతి, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. బీఆర్ఎస్ హయంలో నాటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ సహకారంతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేసుకున్నామని గుర్తు చేశారు. రెండేళ్లుగా అభివృద్ధి పనులు జరగడం లేదని, సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం లక్ష్యం

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మహిళా శక్తి వారోత్సవాల కార్యక్రమాన్ని సోమవారం వివేకానందనగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన అద్భుత పథకం ఇందిరా మహిళా శక్తి పథకమన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా చైతన్య వంతులు కావాలని సూచించారు. మహిళ శక్తి వేడుకల్లో భాగంగా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సభ్యులతో సమావేశం కావడం సంతోషంగా ఉందన్నారు. 2023-25వరకు ఎంపికైన 1447 ఎస్‌హెచ్‌జీ సంఘాలకు రూ.2,80కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. మహిళా శక్తి స్కీం కింద పెట్రోల్ బంక్, ఎలక్ట్రికల్ బస్సు, సోలార్ యూనిట్స్, కిచెన్, క్యాటరింగ్ వంటి వాటిలో లబ్ధి పొందవచ్చని ఆయన అన్నారు. గ్రూప్ సభ్యులు రూ.20లక్షల వరకు రుణాన్ని పొందవచ్చని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ప్రతి మహిళా స్వయం సహాయక సంఘాలలో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపకమిషనర్ గంగాధర్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్, నాయకులు సంజీవరెడ్డి, రామకృష్ణగౌడ్, రాజేందర్, ఇబ్రహీం, చంద్రమోహన్, సాగర్, సీఓలు పాపయ్యగౌడ్, సుజాత, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

టీబీ రహిత సమాజానికి కృషి: డా.షాలినీరెడ్డి

అల్లాపూర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): టీబీ రహిత సమాజానికి కృషి చేస్తున్నట్టు పర్వతనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.షాలినీరెడ్డి తెలిపారు. టీబీ ముక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవరం మేడ్చల్ జిల్లా పర్వతనగర్ యూపీహెచ్‌సీలో 145 మంది ఏఐ ఎక్స్‌రే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏఐ ఎక్స్‌రే ద్వారా టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తించే బృహత్‌కార్యాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. ఆరోగ్య శాఖ అధికారులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక నాయకుల భాగస్వామ్యంతో జిల్లాలో టీబీ నిర్మూలనకు కృషి చేస్తున్నట్టు డా. షాలిని పేర్కొన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు కుటుంబ సభ్యులలో, స్నేహితులు, సమాజంలో కనపడితే వెంటనే ఆస్పత్రికి తీసుకురావాలని, రెండు వారాల కంటే ఎక్కువ కాలం పాటు దగ్గు ఉన్నా, దగ్గినపుడు రక్తం వస్తున్నా వెంటనే టీబీ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఆస్పత్రి సూపర్‌వైజర్ మోహన్, రామకృష్ణ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



ఏఐ ఎక్స్‌రే, పరీక్షలు చేయించుకుంటున్న స్థానికులు

కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

● టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ తెలిపారు. నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జేఎన్‌టీయూ చౌరస్తాలో స్కైవాక్, వై జంక్షన్‌లో అండర్ పాస్, జేఎన్‌టీయూ టూ హైటెక్‌సిటీ రూట్‌లో మెట్రో లేదా లైట్‌రైల్, బబ్బుగూడ పశువుల సంత ప్రదేశంలో ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థ, కేపీహెచ్‌బీ ఐదోఫేజ్‌లో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం, ఆర్టీఏ కార్యాలయానికి స్వంత భవనం, కైత్లాపూర్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించినట్టు ఆయన పేర్కొన్నారు. జేఎన్‌టీయూ వెనకాల ఉన్న శ్రీసాయినగర్, ఇందూ ప్రాజెక్టు, మంజీరా ట్రినిటీ, ఎల్ఐజీ-630, నాలుగో ఫేజ్ ఎదురుగా ఉన్న ఎంఐజీ ప్లాట్స్ గందరగోళానికి త్వరలోనే స్వస్తి చెబుతామన్నారు. జాయింట్ వెంచర్స్‌తో పాటు హౌసింగ్ బోర్డు రిజిస్ట్రేషన్ల విషయమై ఇప్పటికే ఆ సంస్థ ఎండీ దృష్టికి తీసుకెళ్లినట్లు రమేశ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ కృషితోనే కైత్లాపూర్ రోడ్డు విస్తరణ జరుగుతుందని, త్వరలోనే మూసాపేట్ చౌరస్తా నుంచి ఆంజనేయగర్ వరకు కూడా విస్తరణకు శ్రీకారం చుడతామని చెప్పారు. రోడ్డు విస్తరణలో ఆస్తులను కోల్పోయే వారికి ప్రత్యామ్నాయం చూపిన తర్వాత పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, దినేష్‌కుమార్, లక్ష్మణ్, గంధం రాజు, అరవింద్‌రెడ్డి, ఫణీంద్ర, గోపాల్ చౌదరి, రజిత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీనగర్ సెక్షన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమాలింగప్ప సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. హబీబ్‌నగర్, మజీద్, పవర్‌నగర్, ప్రగతినగర్, వసుంధర హాస్పిటల్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, ఆంజనేయనగర్, జనతానగర్, మూసాపేట, ఇంద్రానగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ పేర్కొన్నారు.

హైదర్‌నగర్‌లో..

హైదర్‌నగర్: శాతవాహన విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అడ్డగుట్ట రోడ్డు నంబర్ 8,9,10, సమతానగర్‌లో విద్యుత్ ఉండదని అధికారులు వెల్లడించారు. భాగ్యనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు భాగ్యనగర్ కాలనీ, కేపీహెచ్‌బీ మెయిన్ రోడ్, సాయిబాబా టెంపుల్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 33, వంకాయ 28, బెండకాయ 55, పచ్చిమిర్చి 55, బజ్జిమిర్చి 40, కాకరకాయ 48, బీరకాయ 51, క్యాబేజీ 18, బీన్స్ 95, క్యారెట్ 37, గోబిపువ్వు 30, దొండకాయ 45, చిక్కుడుకాయ 55, గోరు చిక్కుడు 55, బీట్‌రూట్ 28, క్యాప్సికం 61, ఆలుగడ్డ 24, కీర 28, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 23, కంద 55, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 24, చామగడ్డ 28, ముల్లంగి 6-8, చిలగడదుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగకాయలు 6-8, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

హనుమాన్ ఆలయంలో చోరీ

చందానగర్, జూలై 7(ఆంధ్రజ్యోతి): దేవాలయంలో రెండు హుండీలను పగులగొట్టి రూ.30వేల నగదు అపహరించిన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్‌లోని గంగారం జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న హనుమాన్ ఆలయంలో ఆదివారం రాత్రి పూజలు ముగించుకుని అర్చకులు ఇంటికి వెళ్లారు. సోమవారం ఉదయం నాలుగు గంటల సమయంలో ఆలయంలోని రెండు హుండీల్లోని కానుకలు చోరీకి గురైనట్లు గమనించిన వాచ్‌మెన్ ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించాడు. కమిటీ సభ్యులు వచ్చి పరిశీలించగా సుమారు రూ.30వేల వరకు నగదు చోరీకి గురైనట్లు నిర్ధారించారు. కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవనంపై నుంచి పడి సెంట్రింగ్ కూలీ మృతి

కూకట్‌పల్లి, జూలై 7 (ఆంధ్రజ్యోతి): నిర్మాణంలో ఉన్న భవనం పై నుంచి పడి సెంట్రింగ్ కూలీ మృతి చెందాడు. ఈ సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. ఎస్‌హెచ్‌ఓ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ పీఎస్ పరిధిలోని రంగారెడ్డినగర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో మూడో అంతస్తులో రాజ్‌కుమార్ (43) సెంట్రింగ్ పనులు చేస్తున్నాడు. ప్రమాదవశాత్తు కాలు జారి పై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న బాలానగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మహిళలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

మహిళలకు అండగా ప్రభుత్వం: కార్పొరేటర్ రాగం

గచ్చిబౌలి, జూలై 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందని, వారి ఎదుగుదల కోసం సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లిలో సోమవారం పట్టణ మహిళా సంక్షేమ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాలకు రావాల్సిన వడ్డీలేని రుణాలను త్వరలోనే ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, కొత్తగా సంఘాలు ఏర్పాటు చేసుకునే మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న డీసీ ప్రశాంతి

అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

గచ్చిబౌలి, జూలై 7(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్‌లో టౌన్‌ప్లానింగ్ అధికారులే అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని శేరిలింగంపల్లి మదర్ సేవా సమితి అధ్యక్షుడు కొండల్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు సోమవారం శేరిలింగంపల్లి సర్కిల్‌లో జరిగిన ప్రజావాణిలో ఉపకమిషనర్ ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారని, 60, 100గజాల్లో ఐదు, ఆరు అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. అవినీతికి అలవాటు పడిన అధికారులు, సిబ్బందిపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి వారం ప్రజావాణిలో ఎక్కువగా అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందుతున్నా వాటిని అడ్డుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. పారిశుధ్యంపై 3, ఇంజనీరింగ్ శాఖకు 2 ఫిర్యాదులు వచ్చినట్లు డీసీ ప్రశాంతి తెలిపారు.



ఎన్టీఆర్‌నగర్‌లో పీర్ల పండుగ ఉత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

ఎన్టీఆర్‌నగర్‌లో పీర్ల పండుగ

హైదర్‌నగర్, జూలై 7(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్ దర్గాలో ఖాజా ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పీర్లపండుగ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింలు జరుపుకునే రంజాన్, బక్రీద్ తర్వాత మొహర్రం ముఖ్యమైందన్నారు. అందరూ కలిసి సోదరభావంతో పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.



ఏఈఈ శిరీషకు శుభాకాంక్షలు చెబుతున్న అధికారులు, సిబ్బంది

ఏఈఈగా బాధ్యతలు స్వీకరించిన శిరీష

గచ్చిబౌలి, జూలై 7(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా శిరీష సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఆనంద్ ఉద్యోగ విరమణ చేయడంతో ఇక్కడ ఖాళీ ఏర్పడింది. జీహెచ్ఎంసీ పరిధిలోని ఇంజనీర్ల బదిలీల్లో భాగంగా కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో పనిచేస్తున్న శిరీష ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని అధికారులు, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్లు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నికల సందడి షురూ..!

- జీహెచ్ఎంసీ ఎన్నికలకు నియమాల రూపకల్పనలో అధికారులు నిమగ్నం
- రెగ్యులర్ పనులకు ఆటంకంగా మారిన వైనం
- ఒత్తిడికి గురవుతున్న అధికారులు, సిబ్బంది
- నేటి నుంచి ఎన్నికల ప్రక్రియపై సిబ్బందికి శిక్షణ తరగతులు



శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం

గచ్చిబౌలి, జూలై 7(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ అధికారులు గత మూడు రోజులుగా నజరీ నక్ష పనుల్లో బిజీగా ఉన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాలతో పాటు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇచ్చిన ఆదేశాలతో అధికారులు, సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎన్నికల విధుల్లో మార్పులు చేయడంతో వాటిని రూపొందించడంలో అధికారులు నిమగ్నమయ్యారు. అయితే జీహెచ్ఎంసీ కమిషనర్ ట్రేడ్‌లైసెన్స్‌లు, ఇంటి పన్నుల పరిశీలన వంటి పనులు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు, సిబ్బంది ఈ పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సమాధానం చెప్పేవారు లేకపోవడంతో విచారం వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు జీహెచ్ఎంసీకి నిధులు సమకూర్చే పనులు, మరోవైపు ఎన్నికల నిర్వహణలో తీసుకువస్తున్న మార్పుల రూపకల్పనలో సిబ్బందిపై భారం పడుతోంది. ఈ రెండు పనుల్లోనూ బిల్ కలెక్టర్ మొదలుకొని ఉపకమిషనర్ వరకు తప్పకుండా పాల్గొనాల్సి వస్తుంది.

అధికారులపై ఒత్తిడి..

ఓటర్ నమోదు, నజరీ నక్షల పరిశీలన విధుల కేటాయింపు గందరగోళంగా మారింది. నియోజకవర్గంలో ఓటరు నమోదు దరఖాస్తుల పరిశీలన, పోలింగ్ కేంద్రాల వారీగా ప్రభుత్వ పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రార్థనామందిరాలు, పార్కులు, ప్లే గ్రౌండ్స్ తదితర శాశ్వత నిర్మాణాలను నజరీ నక్షలో మార్క్ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఒకే కాలనీ, బస్తీ ఒకే పోలింగ్ కేంద్రంలోకి వచ్చేలా మార్పులు చేస్తున్నారు. ఇందుకోసం రెగ్యులర్ ఉద్యోగుల సేవలు మాత్రమే వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని అధికారులు తెలిపారు. దీంతో ఆఫీస్ సబార్డినేట్ మొదలుకుని సీనియర్ అసిస్టెంట్ వరకు వివిధ స్థాయిల్లోని ఉద్యోగులకు విధులు కేటాయిస్తూ ఎన్నికల విభాగం ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు తమ విధుల్లో బిజీగా ఉన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా పేరొందిన శేరిలింగంపల్లిలో 7 లక్షల మందికి పైగా ఓటర్లు ఉన్నారు.

నేటి నుంచి శిక్షణ తరగతులు..

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి శిక్షణ తరగతులు ఉంటాయని ఉపకమిషనర్ ప్రశాంతి తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు తరగతులు ఉంటాయన్నారు. ప్రతిరోజూ 50 మందికి చొప్పున శిక్షణ ఇస్తామని, వారం రోజుల పాటు శిక్షణ తరగతులు కొనసాగుతాయని ఆమె వెల్లడించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, జూలై 7(ఆంధ్రజ్యోతి): శాతవాహన విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అడ్డగుట్ట రోడ్డు నంబర్ 8,9,10, సమతానగర్‌లో విద్యుత్ ఉండదని అధికారులు వెల్లడించారు. భాగ్యనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు భాగ్యనగర్ కాలనీ, కేపీహెచ్‌బీ మెయిన్ రోడ్, సాయిబాబా టెంపుల్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

హనుమాన్ ఆలయంలో చోరీ

చందానగర్, జూలై 7(ఆంధ్రజ్యోతి): దేవాలయంలో రెండు హుండీలను పగులగొట్టి రూ.30వేల నగదు అపహరించిన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్‌లోని గంగారం జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న హనుమాన్ ఆలయంలో ఆదివారం రాత్రి పూజలు ముగించుకుని అర్చకులు ఇంటికి వెళ్లారు. సోమవారం ఉదయం నాలుగు గంటల సమయంలో ఆలయంలోని రెండు హుండీల్లోని కానుకలు చోరీకి గురైనట్లు గమనించిన వాచ్‌మెన్ ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించాడు. కమిటీ సభ్యులు వచ్చి పరిశీలించగా సుమారు రూ.30వేల వరకు నగదు చోరీకి గురైనట్లు నిర్ధారించారు. కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, జూలై 7(ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం మహిళా శక్తి వేడుకల్లో భాగంగా వివేకానందనగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా శక్తి వేడుకల్లో భాగంగా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సభ్యులతో సమావేశం కావడం సంతోషంగా ఉందన్నారు. 2023-25వరకు ఎంపికైన 1447 ఎస్‌హెచ్‌జీ సంఘాలకు నిధులు మంజూరయ్యాయని, వారిని రుణాలతో పాటు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు.

రూ.20 లక్షల వరకు రుణాలు..

మహిళా శక్తి పథకం కింద పెట్రోల్ బంక్, ఎలక్ట్రికల్ బస్, సోలార్ యూనిట్స్, కిచెన్, క్యాటరింగ్ వంటి రంగాల్లో లబ్ధి పొందవచ్చని, గ్రూప్ సభ్యులకు రూ.20 లక్షల వరకు రుణసదుపాయం ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతీ మహిళ స్వయం సహాయక సంఘాలలో చేరి బ్యాంకులు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఉప కమిషనర్ గంగాధర్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్, నాయకులు సంజీవరెడ్డి, రామకృష్ణగౌడ్, పోతుల రాజేందర్, ఎండీ ఇబ్రహీం, చంద్రమోహన్, సాగర్ పాల్గొన్నారు.

చిన్నారులకు అభినందన..

కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ కాలనీకి చెందిన డాక్టర్ సుజిత్ మోహన్, శ్రీదివ్య దంపతుల 8 ఏళ్ల దృశ్యమీనన్, ఆరు ఏళ్ల దృవీత్ మీనన్ హనుమాన్ చాలీసాను అత్యంత వేగంగా పారాయణం చేసి ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్ నెలకొల్పారు. వారు సోమవారం ఎమ్మెల్యే గాంధీని కలవగా శాలువాతో సత్కరించి అభినందించారు. ఇంత చిన్న వయస్సులో ప్రతిభ చూపడం సంతోషంగా ఉందని, భవిష్యత్‌లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.



పతకాలు ప్రదానం చేస్తున్న కీర్తిరెడ్డి

జిమ్నాస్టిక్స్‌లో పతకాల మోత

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ జూనియర్ జిమ్నాస్టిక్ చాంపియన్‌షిప్‌లో గాడియం స్కూల్ విద్యార్థులు పతకాల మోత మోగించారు. రెండ్రోజులుగా నానక్‌రాంగూడలోని గాడియం పాఠశాలలో జరుగుతున్న ఈ పోటీలు సోమవారం ముగిశాయి. గాడియం పాఠశాల విద్యార్థులు రిథమిక్, డ్యాన్స్, ఆర్టిస్టిక్, ఫ్లోర్, ఆక్రోబాటిక్స్ ఈవెంట్లలో వివిధ వయో విభాగాల్లో 113 స్వర్ణ పతకాలు సొంతం చేసుకొని ఓవరాల్ చాంపియన్‌షిప్ టైటిల్ సాధించారు. ఈ పోటీల్లో 15 రాష్ట్రాలకు చెందిన 850 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. గాడియం విద్యా సంస్థల వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ కె.కీర్తి రెడ్డి విజేతలకు పతకాలు ప్రదానం చేశారు.

శుభాకాంక్షలు



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు చెబుతున్న బీజేపీ సీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి తదితరులు

-హైదర్‌నగర్, జూలై 7(ఆంధ్రజ్యోతి)

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

- జోనల్ కమిషనర్ హేమంత్
- అధికారులతో కలిసి శేరిలింగంపల్లి డివిజన్‌లో పర్యటన



కాలనీల్లో పర్యటించి సమస్యలు పరిశీలిస్తున్న జడ్‌సీ హేమంత్, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తదితరులు

గచ్చిబౌలి, జూలై 7(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో జోనల్ కమిషనర్ హేమంత్ అధికారులతో కలిసి పర్యటించారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. గోపీనగర్, నెహ్రూనగర్, లింగంపల్లి, పాపిరెడ్డి కాలనీల్లో డ్రైనేజీ సమస్య ఉందని, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లు పక్కపక్కనే ఉండటంతో తాగునీరు కలుషితమవుతుందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన జోనల్ కమిషనర్ హేమంత్ వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. లింగంపల్లి, పాపిరెడ్డి కాలనీలో కమ్యూనిటీహాల్స్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. గోపీనగర్ నుంచి హనుమాన్ టెంపుల్ వరకు స్ట్రామ్ వాటర్ పైపులైన్ పనులను గడువులోగా పూర్తిచేయాలని, గోపీనగర్ చెరువు సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు.

నియోజవకర్గంలోని పలు కాలనీలు, బస్తీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని, పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, స్థానిక నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

టీబీ రహిత సమాజానికి కృషి

అల్లాపూర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): టీబీ రహిత సమాజానికి కృషి చేస్తున్నట్టు పర్వతనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.షాలినిరెడ్డి తెలిపారు. టీబీ ముక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవరం మేడ్చల్ జిల్లా పర్వతనగర్ యూపీహెచ్‌సీలో 145 మంది ఏఐ ఎక్స్‌రే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏఐ ఎక్స్‌రే ద్వారా టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తించే బృహత్‌కార్యాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. ఆరోగ్య శాఖ అధికారులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక నాయకుల భాగస్వామ్యంతో జిల్లాలో టీబీ నిర్మూలనకు కృషి చేస్తున్నట్టు డా. షాలిని పేర్కొన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు కుటుంబ సభ్యులలో, స్నేహితులు, సమాజంలో కనపడితే వెంటనే ఆస్పత్రికి తీసుకురావాలని, రెండు వారాలకంటే ఎక్కువ కాలం పాటు దగ్గు ఉన్నా, దగ్గినపుడు రక్తం వస్తున్నా వెంటనే టీబీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.



విద్యుత్ దీపాలతో అలంకరించిన భెల్ టౌన్‌షిప్‌లోని సాయిబాబా ఆలయం



వేడులకు ముస్తాబైన ఎంఐజీకాలనీలోని గురుసాయిబాబా మందిరం

నేటి నుంచి గురుపౌర్ణమి వేడుకలు

- ముస్తాబైన సాయిబాబా ఆలయాలు
- మూడు రోజుల పాటు నిర్వహణకు భారీ ఏర్పాట్లు

భెల్‌కాలనీ, జూలై 7(ఆంధ్రజ్యోతి): షిరిడీ సాయిబాబా ఆలయాలు గురుపౌర్ణమి వేడుకలకు ముస్తాబయ్యాయి. భెల్ టౌన్‌షిప్‌లోని సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి, ఆలయ 28వ వార్షికోత్సవాల నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేశారు. రెండు దశాబ్దాల క్రితం దాదాపు కోటి రూపాలయ వ్యయంతో నిర్మించిన ఈ దేవాలయం జిల్లాల్లోనే ప్రసిద్ధి చెందడంతో గురుపౌర్ణమి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించనున్నారు. ఈ క్రమంలో బాబా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

ఉత్సవాలు ఇలా..

8వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిత్యహారతి, బాబాకు 108 కలశాలతో క్షీరాభిషేకం, సంతోషీ మాత ఆలయంలో అభిషేకం, కుంకుమార్చన, ద్వారకామయిలో హనుమాన్ చాలీసా, విష్ణు సహస్రనామపారాయణం, సంధ్యాహారతి శేజ్‌హారతి తదితర ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి. 9న బాబాకి అభిషేకం, వాస్తుగణపతి ఆలయం, విజయగణపతి ఆలయాల్లో అభిషేకం, గరికతో సహస్రనామార్చన, లక్షపుష్పార్చన, సాయి చాలీసా, విష్ణు సహస్రనామపారాయణం, సాయంత్రం భజన కార్యక్రమాలు జరగనున్నాయి. 10వ తేదీ గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా షిరిడీ సాయి సామూహిక వ్రతాలు,దత్తాత్రేయ స్వామి ఆలయంలో అభిషేకం, సాయి చాలీసా, అన్నదానం, సాయంత్రం సామూహిక విష్ణు సహస్ర నామార్చనలు, అనంతరం కాలనీలో సాయిబాబా నామ నగర సంకీర్తనతో ఉత్సవాలు ముగుస్తాయి.

భారీ స్థాయిలో ఏర్పాట్లు..

గత ఏడాది ఉత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు బాబాను దర్శించుకుని అన్నసమారాధనలో పాల్గొనడంతో ప్రస్తుతం అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. టౌన్‌షిప్, ఎల్‌ఐజీ, విద్యుత్‌నగర్, రామచంద్రాపురం, పటాన్‌చెరు తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతుండడంతో ఉత్సవాలను భారీ స్థాయిలో నిర్వహించనున్నారు.

ఎంఐజీకాలనీలో..

భెల్ ఎంఐజీకాలనీలోని గురుసాయి మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కాలనీలోని మంజీరా రోడ్డుకు ఆనుకుని ఉన్న ఆలయాన్ని వేడుకల కోసం అలంకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేశారు. కాలనీలోని సత్యసాయిబాబా మందిరంలో లక్ష్మీగణపతి హోమం, పంచామృతాభిషేకం, సామూహిక సాయి వ్రతం, గురుపూజలు, పారాయణం తదితర వేడుకలను నిర్వహించనున్నారు.

కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్



మాట్లాడుతున్న బండి రమేశ్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 7(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ తెలిపారు. నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జేఎన్‌టీయూ చౌరస్తాలో స్కైవాక్, వై జంక్షన్‌లో అండర్ పాస్, జేఎన్‌టీయూ టూ హైటెక్‌సిటీ రూట్‌లో మెట్రో లేదా లైట్‌రైల్, బబ్బుగూడ పశువుల సంత ప్రదేశంలో ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థ, కేపీహెచ్‌బీ ఐదోఫేజ్‌లో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం, ఆర్టీఏ కార్యాలయానికి స్వంత భవనం, కైత్లాపూర్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించినట్టు ఆయన పేర్కొన్నారు. జేఎన్‌టీయూ వెనకాల ఉన్న శ్రీసాయినగర్, ఇందూ ప్రాజెక్టు, మంజీరా ట్రినిటీ, ఎల్‌ఐజీ-630, నాలుగోఫేజ్ ఎదురుగా ఉన్న ఎంఐజీ ప్లాట్స్ గందరగోళానికి త్వరలోనే స్వస్తి చెబుతామన్నారు. జాయింట్ వెంచర్స్‌తో పాటు హౌసింగ్ బోర్డు రిజిస్ట్రేషన్ల విషయమై ఇప్పటికే ఆ సంస్థ ఎండీ దృష్టికి తీసుకెళ్లినట్లు రమేశ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ కృషితోనే కైత్లాపూర్ రోడ్డు విస్తరణ జరుగుతుందని, త్వరలోనే మూసాపేట్ చౌరస్తా నుంచి ఆంజనేయనగర్ వరకు కూడా విస్తరణకు శ్రీకారం చుడతామని చెప్పారు. రోడ్డు విస్తరణలో ఆస్తులను కోల్పోయే వారికి ప్రత్యామ్నాయం చూపిన తర్వాత పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, దినేష్‌కుమార్, లక్ష్మణ్, గంధం రాజు, అరవింద్‌రెడ్డి, ఫణీంద్ర, గోపాల్ చౌదరి, రజిత పాల్గొన్నారు.

నాలా పనులు త్వరగా పూర్తి చేయాలి

అల్లాపూర్, జూలై 7(ఆంధ్రజ్యోతి): నాలా నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం అధికారులను ఆదేశించారు. అల్లాపూర్ డివిజన్‌లోని రామారావు నగర్‌లో రూ.1.6 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నాలా నిర్మాణ పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వర్షాకాలంలో రామారావునగర్‌లో వరద బీభత్సం సృష్టించేదని, ప్రస్తుత నాలా పనులు పూర్తయితే ఆ సమస్యకు శాశ్వతంగా పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో నాలా నిర్మాణానికి అదనంగా నిధులు సమకూర్చుకున్నామని గుర్తు చేశారు.రామారావు నాలా రిటైనింగ్ వాల్, సైడ్ వాల్ పనులు వేగవంతమయ్యాయని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తేస్తామని ఆమె చెప్పారు. బీఆర్ఎస్ కూకట్‌పల్లి బీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం, వెంకటయ్య, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి

యజమాని ఇంటికే కన్నం

- యువకుడి సహా ఇద్దరి అరెస్ట్ ● చోరీ కేసులో వీడిన మిస్టరీ
- ఏసీపీ పి.నరేష్‌రెడ్డి

జీడిమెట్ల, జూలై7 (ఆంధ్రజ్యోతి): పని ఇచ్చిన యజమాని ఇంట్లో చోరీ చేసిన కేసులో యువకుడి సహా ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దీంతో కేసు మిస్టరీ వీడింది. సోమవారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ ఏసీపీ పి.నరేష్‌రెడ్డి, సీఐ గడ్డం మల్లేష్, డీఐ కనకయ్యలు వివరాలను వెల్లడించారు. అపురూపాకాలనీకి చెందిన ఎస్. సంగమేష్ పాల బూత్ నిర్వహిస్తున్నాడు. అతని వద్ద సాయిబాబానగర్‌కు చెందిన ఎండీ ఆసిఫ్ (19) పనిచేస్తున్నాడు. ఈనెల 2న మధ్యాహ్నం తమ బంధువుల ఇంట్లో శుభకార్యం ఉందని పటాన్‌చెరు ముత్తంగికి సంగమేష్ వెళ్లాడు. ఇదే రోజు రాత్రి కుమార్తె రిషిక తండ్రికి కాల్ చేసి ఇంటికెప్పుడొస్తున్నావంటూ అడుగగా ఆలస్యమవుతోందన్నాడు. ఆ సమయంలో అక్కడున్న ఆసిఫ్ ఈ విషయాన్ని విని దొంగతనం చేయాలని నిర్ణయించుకొని తన స్నేహితులు మహమ్మద్ అమీర్, మహమ్మద్ ఆసిఫ్‌లతో కలిసి తాను ఇంట్లో చొరబడి బీరువాలో ఉన్న 3.50 లక్షల రూపాయలు, ఫోన్‌లను దోచుకున్నారు. తిరిగెళ్తుండగా ఇంట్లోనే ఉన్న రిషిక వారిని చూసింది. అర్ధరాత్రి తర్వాత వచ్చిన తండ్రికి ఇదే విషయాన్ని చెప్పగా మరుసటి రోజు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న డీఐ కనకయ్య 130 సీసీ కెమెరాలను పరిశీలించి దొంగతనం చేసిన వ్యక్తి ఆసిఫ్ అని నిర్ధారించుకున్నారు. అతడితో పాటు సహకరించిన ఇద్దరిని సైతం సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి 2 లక్షల 15 వేల నగదు, 4 సెల్‌ఫోన్‌లు, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. దొంగలించిన సొత్తుతో కొంత మొత్తం బెట్టింగ్‌లు, జల్సాలు చేశారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ వెంకట్‌రెడ్డి

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

పేట్‌బషీరాబాద్, జూలై 7(ఆంధ్రజ్యోతి): వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అల్వాల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్లోని విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహం వరకు ప్లకార్డులతో ప్రదర్శన చేశారు. ఉపాధ్యాయులు చెప్పిన తోవలో విద్యార్థులు నడిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ట్రాఫిక్ అంశాలను శ్రద్ధగా విని, తల్లి దండ్రులతో ప్రయాణిస్తున్నప్పుడు వినిపించాలన్నారు. రాంగ్ రూట్‌లో ప్రయాణం చేయొద్దని, కారులో ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ధ్రువీకరణ పత్రాలను పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రామచందర్‌రావును ఆయన కార్యాలయంలో బౌరంపేట మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. దుండిగల్, జూలై 7 (ఆంధ్రజోతి) :


మ్యాన్‌హోల్ లీకేజీతో రోడ్డుపై చేరిన మురుగు

మురుగు ఇలా.. నడిచేదెలా?

కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రసూననగర్ నుంచి శ్రీనివాస్‌నగర్ వెళ్లే రోడ్డులో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. రాజరాజేశ్వరి అపార్ట్‌మెంట్ ఎదురుగా గల రోడ్డులో మ్యాన్‌హోల్ నుంచి మురుగు నిత్యం లీకవుతోంది. దీంతో వాహన రాకపోకలకు, నడించేందుకు ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు తెలిపారు. దోమలు ఉధృతికి తోడు దుర్గంధం వెదజల్లుతోందని వాపోయారు. వెంటనే అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.
కుత్బుల్లాపూర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) :

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, జూలై 7(ఆంధ్రజ్యోతి): గాజులరామారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఆర్ఎమ్‌నగర్, ఉషాముళ్లపూడి, శ్రీరామ్‌నగర్ 11కేవీ ఫీడర్లలో ఉదయం 9గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏఈ చైతన్య భార్గవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమయంలో వీవీ నగర్, భవానీనగర్, చిత్తారమ్మ దేవీనగర్, చంద్ర గిరినగర్, జయశంకర్‌నగర్, మల్లారెడ్డినగర్, భారత్ ఫంక్షన్‌హాల్ రోడ్డు, పీఎన్ఆర్ రోడ్డు ఏరియాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. శ్రీరామ్‌నగర్ రోడ్డు, బేకరిగడ్డ, ఎస్‌సీబీనగర్ , జహంగీర్‌బస్తీ, ఎంఎఫ్ ఫంక్షన్‌హాల్ రోడ్డు, ఉమాదేవినగర్, ఎన్టీఆర్‌నగర్, అంబేడ్కర్‌నగర్, చంద్రగిరినగర్‌లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

పేట్ బషీరాబాద్‌లో..

పేట్‌బషీరాబాద్ : కొంపల్లి సబ్-స్టేషన్ పరిధిలో ఫీడర్ మరమ్మతులు కారణంగా విద్యుత్ ఉండదని ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకనటలో తెలిపారు. సెంట్రల్ పార్కు, అనూ ఫర్నిచర్, హైవే రోడ్డు, ఎంఆర్ ఫంక్షన్‌హాల్ హైవే రోడ్డు, అపర్ణ మైస్‌విల్లాస్, రాజధాని ధాబా, కొంపల్లిబ్రిడ్జి ఏరియాలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. జయభేరి నందక ఆస్పత్రి రోడ్డు, బొబ్బిలిలైన్, సురేఖ ఆస్పత్రి హైవే రోడ్డు, సెంట్రల్ పార్కు మున్సిపల్ ఆఫీస్ రోడ్డు, కొంపల్లి గ్రామంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని తెలిపారు.

కార్పొరేషన్ కమిషనర్‌పై విచారణ చేపట్టండి

- అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణ
- ప్రజావాణిలో బీజేపీ నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు సతీష్ ఫిర్యాదు


అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తాకు వినతి పత్రాన్ని అందజేస్తున్న సతీష్

నిజాంపేట్, జూలై 7(ఆంధ్రజ్యోతి): అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న కార్పొరేషన్ కమిషనర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని బీజేపీ నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ అన్నారు. సోమవారం ప్రజా వాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తాకు ఆయన ఫిర్యాదు చేశారు. కార్పొరేషన్ పరిధిలోని పార్కులు, ప్రభుత్వ స్థలాలు, చెరువులు, రోడ్డులు ఆక్రమణలతో పాటు అక్రమ అనుమతుల వంటి వాటిపై పూర్తి ఆధారాలతో చర్యలు తీసుకోవాలని, ప్రజా ఆస్తులను కాపాడాలని ఆయనకు పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. కేవలం షోకాజ్ నోటీసులతో సరిపెడ్తున్నారన్నారు. అక్రమార్కులకు సహకరిస్తున్న ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో పూర్తి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఆక్రమణలివే..

- నిజాంపేట్ శ్రీనివాసనగర్ కాలనీ మాస్టర్ ప్లాన్ రోడ్డులో సర్వేనంబర్ 191 ప్రభుత్వ భూమిలో అనుమతులు రద్దు చేయాలని ఫిర్యాదు ఇచ్చామని, కానీ ప్రగతినగర్ సాయిలక్ష్మి లే-అవుట్ సర్వేనంబరు 183 నందు పార్కు స్థలంలో 1800 స్క్వేర్ యార్డ్ లోకల్ నిర్మాణ అనుమతులు ఇవ్వడానికి ప్రయత్నం చేశారన్నారు.
- రేణుకా ఎల్లమ్మ కాలనీ సర్వేనంబరు 486లో రోడ్డు ఆక్రమించుకొని చేపట్టిన నిర్మాణంపై ఫిర్యాదు చేసి 4 నెలలు గడిచినా చర్యలు తీసుకోలేదన్నారు. ఈ ప్రాంతంలో రోడ్డు ఆక్రమించుకొని, గేటు నిర్మిస్తున్నారన్నారు.
- ప్రగతినగర్ సర్వేనంబరు 141లో అనుమతి తీసుకొని, పక్కనున్న ప్రభుత్వ సర్వేనంబరు 142లో భూమిని కలుపుకొన్నారన్నారు. ఈ అనుమతులను రద్దు చేయాలని, దీనిపై బాచుపల్లి తహసీల్దార్ జూన్ మాసంలో లేఖ రాసినా అనుమతులు ఎందుకు రద్దు చేయలేదని ప్రశ్నించారు.
- బాచుపల్లి బ్లాక్‌మైండ్ కాలనీలో.. రెండు పార్కుల కబ్జా, సాయినగర్ ఫ్రీడమ్ పార్కు ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోగా నిర్మాణ దారులకు సహకరించారని ఆరోపించారు. ఆయనపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆక్రమణదారులపై సైతం క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. అరుణ్‌రావు, ఈశ్వర్‌రెడ్డి, తిలోక్ వినతిపత్రం ఇచ్చినవారిలో ఉన్నారు.

శిథిలావస్థ భవనంపై ఐదంతస్తుల నిర్మాణం

- ప్రమాదకరంగా భవంతి
- ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికుల ఆందోళన
- ఆపై మురుగునీటి పైపులైన్ లీక్
- వెదజల్లుతున్న దుర్వాసనతో పక్కింటి వాసులకూ తప్పని తిప్పలు
- చర్యలు తీసుకోవాలని వేడుకోలు


లీకవుతున్న మురుగు నీటి పైపులైన్

షాపూర్‌నగర్, జూలై 7(ఆంధ్రజ్యోతి): పాత భవనాన్ని ఓ వ్యక్తి కొని దానిపై ఐదు అంతస్తులు నిర్మించాడు. ఈ భవనం శిథిలావస్థకు చేరుకొని పైనుంచి మురుగు నీటి పైపులైన్ లీక్ వల్ల తీవ్ర దుర్గంధం వెదజల్లడంతో పాటు పక్కింట్లోని వారు ఇంటిలో ఉండలేని దుస్థితి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్‌నగర్ హెచ్ఎంటీ సొసైటీలో నెలకొన్న ఈ సమస్యతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈప్రాంతం షాపూర్‌నగర్ మార్కెట్‌కు అతిసమీపంలో ఉంది. పాత బిల్డింగ్‌లో ఆరు షట్టర్‌లున్నాయని, వ్యాపార దుకాణాలు నడుస్తున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పక్కింటి వారు ఎంతోమంది అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి తమ గోడు విన్నవించుకున్నా ఫలితం లేదని వాపోతున్నారు. అయితే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఇంటి యజమానికి మద్దతుగా మాట్లాడుతున్నారని ఆరోపిస్తున్నారు. దీనిలో టౌన్ ప్లానింగ్ అధికారులు, రాజకీయంగా పెద్దనాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. ఎటువంటి ప్రమాదం జరగకముందే ఈ భవనాన్ని కూల్చివేయాలని పలువురు స్థానికులు, పక్కింటి వారు కోరుతున్నారు.

త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తాం

- జలమండలి జీఎం మాధవి


కుత్బుల్లాపూర్ : డీసీ మల్లారెడ్డికి అర్జీలను అందజేస్తున్న ప్రజలు

పేట్‌బషీరాబాద్ , జూలై 7(ఆంధ్రజ్యోతి): త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని జలమండలి జీఎం మాధవి స్పష్టం చేశారు. సోమవారం జలమండలి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 8 ఫిర్యాదులందాయి. లోప్రెజర్ సమస్యతో నీరు సరఫరా అవుతోందని, డ్రైనేజీ నుంచి మురుగు పొంగుతోందని, మురుగు నీటి కోసం నూతన పైప్‌లైన్‌లు ఏర్పాటు చేయాలని వినతి పత్రాలను సమర్పించినట్లు మాధవి తెలిపారు. అర్జీల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కుత్బుల్లాపూర్‌లో..

కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణికి ప్రజల నుంచి స్పందన వచ్చింది. కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో జరిగిన ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి 6, ఇంజినీరింగ్ విభాగానికి 3, వెటర్నరీ విభాగానికి 1. యూబీడీ విభాగానికి ఒక దరఖాస్తు వచ్చినట్లు డీసీ నర్సింహ తెలిపారు. గాజులరామారం సర్కిల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టౌన్ ప్లానింగ్ విభాగానికి 7, ఇంజినీరింగ్ విభాగానికి 3 దరఖాస్తులు వచ్చినట్లు డీసీ మల్లారెడ్డి తెలిపారు. దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాడు.. నేడు


వాజ్‌పేయినగర్‌లో రోడ్డు వేయక ముందు..


రోడ్డు వేసిన తర్వాత..

వాజ్‌పేయినగర్‌లో సీసీరోడ్డు నిర్మాణం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుత్బుల్లాపూర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : వాజ్‌పేయినగర్‌లో రెండురోజుల క్రితం వినాయక మండలం సమీపంలో అధికారులు.. మొదటి సీసీ రోడ్డు ఏర్పాటు చేశారు. "కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని వాజ్‌పాయినగర్‌లో శిథిలమైన రోడ్డు, వరద నీటి నిల్వలతో ప్రజల ఇబ్బందులు" అనే శీర్షికన ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వరుస కథనాలకు అధికారులు స్పందించారు. ఈ సమస్య పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ చూపిన ఆంధ్రజ్యోతికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

- ఆటో యూనియన్ల ర్యాలీ


ర్యాలీలో నాయకులు, డ్రైవర్లు

షాపూర్‌నగర్, జూలై 7(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆటో డ్రైవర్ల యూనియన్‌ల నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం జీడిమెట్ల బస్సు డిపో నుంచి షాపూర్‌నగర్ ఉషోదయ టవర్స్ వరకు ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, టీయూసీఐ అనుబంధ ఆటోడ్రైవర్స్ నాయకులు మాట్లాడుతూ ఈనె 9న జరిగే దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో రవాణా రంగ కార్మికులు, ఆటో డీసీఎం, లారీ, మినిగూడ్స్ వెహికల్స్ డ్రైవర్స్, ఓనర్స్ కార్మికులకు రక్షణ కల్పించేందుకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా, థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్ విధానాలను అందుబాటులోకి తేవాలన్నారు. రవాణా రంగ కార్మికులకు శాపంగా మారిన జీవో 21ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు ఏర్పాటుచేసి బీమా సౌకర్యం కల్పించాలన్నారు. నాన్‌లోకల్ పర్మిట్లు నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఓలా, ఊబర్, రాపిడో వంటి ప్రైవేట్ యాప్‌ల దోపిడీకి చెక్ పెట్టాలని, అందుకు కేరళ ప్రభుత్వ వినియోగిస్తున్న యాప్(సవారి)ను దేశవ్యాప్తంగా అమలు చేయాలన్నారు. 29 కార్మిక చట్టాలను పునరుద్ధరణ చేయాలని, నాలుగు కొత్త లేబర్ కోడ్‌ల రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండలాధ్యక్షుడు కీలుకాని లక్ష్మణ్, నాయకులు పసుల అంజయ్య, ఖలీల్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కే. స్వామి, ప్రవీణ్, నర్సింహారెడ్డి, టీయూసీఐ రాష్ట్ర నాయకులు వి. ప్రవీణ్, ఈశ్వర్, ఆటోడ్రైవ్‌లు పాల్గొన్నారు.


సెల్‌ఫోన్‌లతో బాధితులు, చిత్రంలో ఏసీపీ నరేష్‌రెడ్డి తదితరులు

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ల అప్పగింత

జీడిమెట్ల,జూలై 7(ఆంధ్రజ్యోతి): పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను పోలీసులు రికవరీ చేసి బాధితులకు అందజేశారు. సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని 69 మందికి వాటిని ఏసీపీ నరేష్‌రెడ్డి అందజేశారు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఆవరణలో సోమవారం ఈకార్యక్రమం జరిగింది. జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ పాల్గొన్నారు.

కబ్జాదారుల చెరలో ప్రభుత్వ భూమి

- చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ ఫిర్యాదు


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, రవీందర్‌నాయక్‌లు

దుండిగల్, జూలై 7(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ, దుండిగల్ గ్రామ తండా పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమి సర్వేనంబర్ 684లో కోట్ల విలువ చేసే భూమిని కొందరు కబ్జా దారులు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు రవీందర్ నాయక్‌లు కోరారు. సోమవారం దుండిగల్ తహసీల్దార్ మతిన్‌కు వినతి పత్రం ఇచ్చి ఫిర్యాదు చేశారు. కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిపై తప్పుడు పత్రాలు సృష్టించి, ఆ భూమిని ఆక్రమించి, కబ్జాదారులు పట్ట పగలు భూమిని చదును చేసి నిర్మాణాలు కొన సాగిస్తున్నారని తెలిపారు. తక్షణమే ఆభూమిని పరిశీలించి కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని కోరారు.

ఫంక్షన్‌హాల్ కోసం వెయ్యి గజాలు కేటాయించాలి

సర్వేనంబరు 684లో 425.24 ఎకరాలు ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. 5 సంవత్సరాల క్రితం రెండు తండాల ప్రజల అవసరాల కోసం మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటే ఇప్పటివరకు కేటాయించలేదన్నారు. కానీ ప్రభుత్వ భూమిని పట్ట పగలే చదును చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రజావసరాల కోసం, కమ్యూనిటీహాల్ కోసం 1000 గజాలు కేటాయించేలా తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు.


ప్రజలతో మాట్లాడుతున్న శ్రీశైలంగౌడ్

ఉపాధికి చిరునామా కుత్బుల్లాపూర్

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అన్ని వర్గాల ప్రజలకు భాండాగారమని దీనిని మినీ ఇండియా అంటుంటే ఎంతో సంతోషం కలుగుతోందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నిరుద్యోగులకు, నిరుపేదలకు ఉపాధికల్పన స్థావరంగా మారిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కుత్బుల్లాపూర్ అన్ని విధాల అభివృద్ధి చెందుతోందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నిధుల కోసం వినతి

పేట్‌బషీరాబాద్ , జూలై 7(ఆంధ్రజ్యోతి): కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని పలు కాలనీల్లో అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ దృష్టికి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ తీసుకు వచ్చారు. దీంతో అభివృద్ధి పనులకు రూ. 12కోట్ల ప్రతిపాదన సిద్ధం చేసి అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని సీఎండీ శ్రీదేవిని కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. సీఎండీ స్పందిస్తూ, నిధులు మంజూరు చేయిస్తానని హామీఇచ్చారు.

మాస్టర్ ప్లాన్ ప్రకారం 100 ఫీట్ల రోడ్డు చేపట్టాలి

నిజాంపేట్, జూలై 7(ఆంధ్రజ్యోతి): మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రతిపాదిత 100 అడుగుల రోడ్డు సర్వేన ంబర్లు 41, 42లో మొదలు కొన్ని సర్వేనంబర్లు 53,54ల మీదుగా వెళ్తోందని అంటిలియా కాలనీ అధ్యక్షుడు మహేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, కాలనీ వాసులు రాజారెడ్డి తెలిపారు. కాని మల్లంపేట, బాచుపల్లికి చెందిన కొందరు... 100 అడుగుల రహదారి అంటిలీయాలో ఉన్న సర్వేనంబర్లు 36, 37, 38, 39, 40 ల మీదుగా వెళ్తున్నదని హెచ్ఎండీఏ, హైడ్రా అధికారులను తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. అంటిలియా సర్వేనంబర్లుకు 100 ఫీట్ల రోడ్డు లింక్ పెడుతున్నారని, ఈ రహదారితో కాలనీకి, తమకు ఎలాంటి సంబంధమూ లేదన్నారు. కేవలం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో లబ్ధి పొందేందుకు అంటిలియా చుట్టుపక్కల కాలనీల్లో ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని, నివాసితుల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఓఆర్ఆర్ ఎగ్జిట్-4ఎ నుంచి రెడ్డి ల్యాబ్స్ మీదుగా దర్గా వరకు 100 ఫీట్ల రోడ్డును అందుబాటులోకి తీసుకు వస్తే ట్రాఫిక్ సమస్య పూర్తిగా తొలగిపోనుందని కాంగ్రెస్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

ఈ కొమ్మలను తరలించండి


ప్రసూనవనగర్ రోడ్డుపై పడేసిన కొమ్మలు

కుత్బుల్లాపూర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని ప్రసూననగర్‌లో విద్యుత్ తీగల కింద ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను విద్యుత్ అధికారులు తొలగించారు కాని ఇక్కడే పడేశారు. దీంతో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ గాలులు వీచినప్పుడు చెట్ల ఆకులు రోడ్లపై చేరుతున్నారు. ఇవి కాస్తా అపరిశుభ్రంగా తయారవుతున్నాయి. వెంటనే స్పందించి వాటిని తరలించాలని స్థానికులు కోరుతున్నారు.